# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 379 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.27.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ రాష్త్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## ఆంధ్ర ప్రదేశ్ మద్యం కుంభకోణం నిందితుల కస్టడీ పై ఏసీబీ కోర్టు తీర్పును మే 29 కి వాయిదా




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 26**

మద్యం కుంభకోణం కేసులో ముద్దాయిల కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు.. తన తీర్పును వాయిదా వేసింది. మే 29వ తేదీకి ఈ తీర్పును వాయిదా వేస్తున్నట్లు కోర్టు సోమవారం వెల్లడించింది. మద్యం కుంభకోణంలో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో(ACB Court) సోమవారం ఉదయం వాదనలు జరిగాయి. వాదనలు విన్న కోర్టు సాయంత్రం తీర్పు వెలువరిస్తామని తెలిపింది. దీంతో తీర్పును రిజర్వు చేసింది. కానీ తీర్పును మే 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ఆ తర్వాత ప్రకటించింది.

## తాజ్మహల్ రక్షణకు యాంటీ డ్రోన్ వ్యవస్థ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

తాజ్మహల్ వద్ద యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సి ఐ ఎస్ ఎఫ్ నిర్ణయించింది. తాజ్ భద్రతాధికారి సయ్యద్ ఆరిఫ్ ఈ విషయాన్ని వెల్లడించారు. కట్టడం చుట్టూ సుమారు 8 కి.మీ పరిధిలో ఆ వ్యవస్థ పనిచేస్తుందని, ఏదైనా డ్రోన్ ప్రవేశిస్తే దాన్ని అడ్డుకుంటుందని వివరించారు. మరికొన్ని రోజుల్లో వ్యవస్థ ఏర్పాటు పూర్తవుతుందని పేర్కొన్నారు. ఆర్డీఎక్స్‌తో తాజ్ను పేల్చేస్తామని నిన్న బాంబు బెదిరింపు వచ్చిన సంగతి తెలిసిందే.

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

ఏఐసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కలిసారు టిపిసిసి నూతన కార్యవర్గ ఖరారు పై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో చర్చించారు. తాజాగా మరోసారి ఈ విషయంపై కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ చర్చిస్తున్నారు. టీపీసీసీ నూతన కార్యవర్గం ఏర్పాటుపై రాష్ట్రంలో ఉత్కంఠ నెలకొంది. ఏ క్షణంలోనైనా టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కడపలో 3 రోజుల మహానాడుకు గ్రాండ్ గా ఏర్పాట్లు




**కడప నివాస్ న్యూస్ మే 26**

ఈసారి మహానాడులో అదిరిపోయే మెనూ, పసందైన విందు సీమ ప్రజల కోసం నాన్‌వెజ్ స్పెషల్ – దోసకాయ మటన్! ఘాటైన, రుచికరమైన దెందులూరు ఆవకాయ పచ్చడి కూడా మెనూలో ఉంది. వేలాది మందికి పసందైన భోజనం ఏర్పాటు చేస్తున్నారు.. సీమ సంప్రదాయ రుచులు, నాన్‌వెజ్ ప్రియులకు పండగే! దోసకాయ మటన్, దెందులూరు ఆవకాయతో మహానాడు విందు అదిరిపోనుంది! ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు.

## మంత్రి పదవుల కోసం భారీ రేస్

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో పదవుల పంచాయతీ తేలడం లేదు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో పదవుల పంచాయతీ తేలడం లేదు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయిందన్న మాటే కానీ ఎవరికీ సంతృప్తి లేదు. మంత్రి పదవుల భర్తీ లేదు, నామినేటెడ్ పోస్టుల్లేవు.. కనీసం పీసీసీ కార్యవర్గాన్ని కూడా భర్తీ చేయలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు వివిధ కారణాలతో వాయిదాలు పడుతూనే వస్తున్నాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ పనులు పూర్తి చేయాలని అనుకుంటున్నారు. హైకమాండ్ కూడా ఎప్పట్లాగే కసరత్తు చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ గ్రీన్ సిగ్నల్ వస్తుందా అన్నది మాత్రమే ఎవరికీ అర్థం కావడం లేదు.

మంత్రి పదవుల కోసం భారీ రేస్

ఖాళీ ఉన్నది ఆరు మంత్రి పదవులు. కానీ పోటీ పడుతున్న వారు ఇరవై మంది వరకూ ఉన్నారు. ఇంకా మిగిలిన వారూ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని అనుకుంటున్నారు. అయితే ఇప్పుడు మంత్రి పదవుల్ని భర్తీ చేయాలంటే.. జిల్లాలు, సామాజికవర్గాలను సమన్వయం చేసుకోవాలి. అలా చేసుకుంటే ఆశలు పెంచుకున్న పార్టీ నేతలకు అవకాశం ఇవ్వలేరు. అలా ఇవ్వకపోతే వారు చేసే రచ్చ పార్టీని డ్యామేజ్ చేస్తుంది. అందుకే ఏడాదిగా మంత్రి పదవుల భర్తీ అంశాన్ని పక్కన పెట్టేశారు.

కనీసం నామినేటెడ్ పోస్టుల భర్తీ అయినా ?

కాంగ్రెస్ క్యాడర్ పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉంది. పార్టీని నమ్ముకున్న వాళ్లు.. తమకు ఏదో ఓ పదవి వస్తుందని ఆశ పడుతున్నారు. ఈ అశ ఇలా కొనసాగుతూనే ఉంది. కొన్ని పదవులు ప్రకటించినా ఇంకా మెజార్టీ పదవుల్ని ప్రకటించాల్సి ఉంది. ఇందు కోసం కొత్త ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఓ ఫార్ములాను రెడీ చేశారు. దానిపై కసరత్తు చేశారు. పదవుల పేర్లతో షార్ట్ లిస్టు కూడా రెడీ అయిందని చెప్పుకున్నారు. కానీ ప్రకటన మాత్రం రావడం లేదు.

పార్టీపదవులపైనా అదే నాన్చుడు

పీసీసీ చీఫ్ ను నియమించారు కానీ ఇప్పటి వరకూ కార్యవర్గం లేదు. మంత్రి పదవులకు, నామినేటెడ్ పోస్టులకు లింకు పెట్టి అక్కడ చాన్స్ దక్కని వారికి పార్టీ పదవులు ఇవ్వాలనుకుంటున్నారు. ఇక్కడా కసరత్తులు చేసి చాలా కాలం అయింది. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయమూ ప్రకటించలేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడాలంటే.. ముందుగా క్యాడర్ కు పదవులు ఇవ్వాలి. ఎంత ఆలస్యం చేస్తే అంత డ్యామేజ్ జరుగుతుంది. రాష్ట్ర నాయకత్వాన్ని ఎంత బలంగా ఉంచితే.. వారు పదవుల పంపకం తర్వాత ఏర్పడే సమస్యల్ని అంతగా కవర్ చేస్తారు. కానీ ఈ రెండు విషయాల్లోనూ హైకమాండ్ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది.

## నేటితో ముగియనున్న సరస్వతి పుష్కరాలు

**భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 26**



భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధ్యాత్మికత తో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నా నాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుం టున్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా మార్చారు. ఈ సాయంత్రం 7 గంటలకు త్రివేణి సంగమంలో సప్తహా రతులు జరగనున్నాయి. అలాగే పుష్కరాల ముగిం పు సందర్భంగా పూజారు లు చండీ హెూమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారు లు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందు లు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పుష్కర స్నానానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రానున్నారు. అనంతరం ముగింపు వేడుకల్లో పాల్గొని నవరత్నామాల హారతిని దర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, నాగఫణి శర్మలు పాల్గొంటారు. పుణ్యస్నానం అనంతరం భక్తులు క్యూలైన్లలో బారులు తీరుతూ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరో వైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

## ప్రాధాన్యమిస్తే సరే కాదంటే కొత్త పార్టీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**




తండ్రి కేసీఆర్‌తో తేల్చుకోవాలనుకుంటున్న ఎమ్మెల్సీ కవిత ఆయన పిలుపు కోసం ఎదురుచూపు.. లేఖ లీకేజీపై ఆగ్రహంగా కేసీఆర్ తనలి లీకువీరులెవరో తేలే వరకు పార్టీకి దూరం.. పార్టీ పెడితే తెలంగాణ జాగృతే? రోజంతా ఇంటికే పరిమితం.. భర్త తరఫు కుటుంబం, సన్నిహితులతో మంతనాలు భారత రాష్ట్ర సమితిలో తగిన ప్రాధాన్యం దక్కకుంటే తన దారి తాను చూసుకోవాలనే యోచనలో కేసీఆర్ తనయ కవిత ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై అధిష్ఠానం స్పందన కోసం ఆమె ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ నుంచి పిలుపు వస్తే అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించాలనుకుంటున్నారు. ప్రధానంగా రెండు అంశాలపై ఆమె పట్టుబడుతున్నట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. పార్టీలో తిరిగి తనకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు. అలాగే, కేసీఆర్ చుట్టూ ఉన్న కోటరీ, తాను ప్రస్తావించిన దయ్యాల సంగతి కూడా తేల్చాల్సిందేనని గట్టిగా పట్టుబడుతున్నారు. పార్టీ అధినేత సానుకూలంగా స్పందించకుంటే కఠినమైన నిర్ణయం తీసుకునే యోచనలో కవిత ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అవసరమైతే బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లేందుకు కూడా ఆమె సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కవిత కొత్త పార్టీ దిశగా అడుగులు వేసే అవకాశం లేకపోలేదని అంటున్నాయి. రెండు వారాల కిందటే కవిత కీలక నిర్ణయం తీసుకుంటుందని భావించారు. ఎందుకో కార్యరూపం దాల్చలేదు. తాను రాసిన లేఖపై కేసీఆర్ స్పందిస్తారని, తాను ప్రస్తావించిన అంశాలపై చర్చిస్తారని ఆమె భావించారని, కానీ అవేమీ జరగలేదని, మరికొంత సమయం కవిత ఎదురు చూశారని, ఈ లోగా ఆమె రాసిన లేఖ బయట పడిందని తెలిపాయి.

పార్టీ పేర్లు ఇవే

తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లాల్సివస్తే కొత్త పార్టీ పెట్టడం ఖాయమని కవిత సన్నిహితవర్గాలు వెల్లడించాయి. ఒకటి రెండు పేర్లు చర్చకు వచ్చినట్లు సమాచారం. తన మానస పుత్రిక తెలంగాణ జాగృతి సంస్థ పేరునే పార్టీ పేరుగా ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి(టీబీఆర్ఎస్) పేరును కూడా ఆమెతో సన్నిహితంగా ఉండే కొందరు బీసీ నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.

లీకేజీపై కవిత గరంగరం

ముఖ్యంగా తన లేఖ లీకేజీపై కవిత తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. తాను చెబుతున్న దయ్యాలే వాటిని కావాలని బయటకు విడుదల చేసి ఉండాలని ఆమె భావిస్తున్నారు. ముందు లేఖ ఎలా లీకైందన్న విషయం బయటకు రావాల్సిందేనని కవిత పట్టుబడుతున్నట్లు తెలిసింది. గతంలోనూ అనేక చేదు అనుభవాలను కవిత ఎదుర్కొన్నారని సన్నిహిత వర్గాలు అంటున్నాయి. గతంలో కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడేందుకు కవిత పలుమార్లు ప్రయత్నించినా తన తండ్రికి ఫోన్ కూడా ఇవ్వకుండా చేశారని, ఇటువంటి పరిస్థితులు ఆమెకు మింగుడు పడకుండా చేశాయని సమాచారం. తన లేఖ లీకేజీ వీరులెవరో తెలిసేదాకా పార్టీ కార్యాలయానికి కానీ, కేసీఆర్ వద్దకు కానీ వెళ్లకూడదని మరో ఆలోచన కూడా కవితకు ఉన్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. తాను రాసిన లేఖనే లీకు చేస్తారా అన్న ఆగ్రహావేశాలతో ఆమె ఉన్నట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా లీకు వీరులపై పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోవాల్సిందేనని (మిగతా 4 లో)

## ఉపాధ్యాయులు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి: భద్రాద్రి డిఇఓ యం.వెంకటేశ్వర చారి

### ప్రభుత్వ పాఠశాలల్లో నమోదును పెంచాలని పిలుపు





**నివాస్ న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కొమ్ముగూడెం మరియు కే టి పి ఎస్ పాఠశాలనులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరా చారి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజశేఖర్ తో కలిసి సందర్శించారు.జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు చివరి విడత శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమైనది. ఈ విడతలో మొత్తం ఆరు కేంద్రాలలో 675 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శిక్షణ పొందనున్నారు. పాల్వంచలోని జెడ్పీ హెచ్ ఎస్ కొమ్ముగూడెం మరియు జెడ్పీ హెచ్ కే టి పి ఎస్ పాఠశాలను లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజశేఖర్ తో కలిసి సందర్శించారు.శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుతం తరగతి గది డిజిటల్ తరగతి గదిగా మారబోతున్న తరుణంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకుని వాటిని తరగతి గదిలో విద్యార్థిని విద్యార్థులకు అందించినప్పుడే ఈ శిక్షణకు సార్థకత చేకూరుతుందని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదును పెంచాలని పిలుపునిచ్చారు. కేటీపీఎస్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించి శిక్షణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.శిక్షణలో ఉపాధ్యాయులతో పాటు డిఇఓ భోజనాన్ని రుచి చూసి కోర్సు డైరెక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జిలు ఎస్ కే సైదులు,బి. శ్రీనివాసరావు,డిఆర్పీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్విగ్విజయముగా ముగిసిన వేసవి బడి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమాల్. గ్రామం ప్రాథమిక పాఠశాల జిల్లా విద్యాశాఖ శాఖ సూచన మరియు తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ పర్యవేక్షణలో తేది:25.4.2025 నుండి ప్రారంభం అయిన వేసవి బడి శిబిరం నేడు తేది 26.5.2025 వరకు దాదాపు నెల రోజుల పాటు నిర్వహించనైనది. ఈ శిబిరంలో విద్యార్థులు తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం, డ్రాయింగ్, చేతి వ్రాత, ప్రాజెక్ట్ వర్క్ తదితర విషయాలలో విద్యార్థులు మెళుకువలు నేర్చుకున్నారు. కావున ఈరోజు విద్యార్థులతో ముచ్చటించి, విద్యార్థుల మరియు వాలంటీర్ల అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్లు శివలీల, శిరీష మరియు సర్వీస్ పర్సన్స్ సోఫీ లను ప్రత్యేకంగా అభినందించనైనది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, సునిత, వెంకటేశ్వరమ్మ, దౌలత్ బీ తదితరులు పాల్గొన్నారు..

## కొత్తగూడెంలో ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం క్రికెట్ లో మెళకువలు నేర్పిస్తున్న కోచ్ లు...





**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం (డి వై ఎస్ ఓ) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ( బి కె డి సి ఎ) వారు సంయుక్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని కొత్తగూడెం,ప్రగతి మైదాన్ నందు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో ఇప్పటి వరకు 285 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణను కొనసాగిస్తున్నారు. కాగా ప్రతిరోజు జాయిన్ అయ్యే కొత్త అభ్యర్థులతో ఈ సంఖ్య పెరుగుతూనే ఉంది.ప్రతిరోజు ఉదయం-సాయంత్రం శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొదటి బ్యాచ్ ఉదయం 05:30 గంటలను 07:30 వరకు, 2వ బ్యాచ్ ఉదయం 07:00 నుండి 09:00 గంటల వరకు, మరియు సాయంత్రం 3వ బ్యాచ్ 05:30 నుండి 07:30 వరకు, 4వ బ్యాచ్ 07:00 గంటల నుండి 09:00 గంటల వరకు శిక్షణ కొనసాగుతోంది. ఈ వేసవి శిక్షణా శిబిరం పూర్తిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుడగం మహేష్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి ఎస్ రావు గార్ల నేతృత్వంలో కోచ్ పంతంగి సాయి నిరంజన్ చే శిక్షణ నిర్వహించడం జరుగుతుంది.ఈ శిక్షణలో ఉదయం మరియు సాయంత్రం క్రికెట్ శిక్షణ పొందే అభ్యర్థులకు అందరికీ కూడా క్రికెట్ డ్రిల్స్, నెట్ ప్రాక్టీస్, ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యతలపై శిక్షణ ఇవ్వడం మరియు వారం చివరలో ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించడం,క్రీడాకారులు సైతం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు స్వయంగా శిక్షణను వీక్షించి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రికెట్ శిక్షణా శిబిరంలో శిక్షకులుగా పి.సాయి నిరంజన్, సహాయక శిక్షకులుగా బి. ప్రసాద్, ఏ. శ్రీనివాస్ మరియు నరేందర్ వ్యవహరిస్తున్నారు

## మిస్ ఇండియా వివాదంపై విచారణ!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా 72వ ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన బ్రిటన్‌కు చెందిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ అనూహ్యంగా ఈ పోటీల నుంచి వైదొలిగి ఈ నెల 16న తిరిగి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే తొలుత తన వ్యక్తిగత కారణాల వల్ల పోటీల నుంచి తప్పుకుంటు న్నట్లు తెలిపిన మిస్ ఇంగ్లాండ్. తమ దేశానికి వెళ్లిన తర్వాత మిస్ వరల్డ్ పోటీలపై సంచలన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఇంగ్లాండ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మిస్ వరల్డ్ పోటీల నుంచి తప్పుకోవడానికి గల కారణాలు వివరించింది. అయితే పోటీల్లో పాల్గొనేం దుకు వచ్చిన పోటీదారుల ను పోటీల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు మేకప్‌తోనే ఉంచుతున్నారని.. టిఫిన్ చేసే సమయంలో కూడా మేకప్ తీసే అవకాశం ఇవ్వడం లేదని ఆమె ఆ ఇంటర్వ్యూలో తెలిపింది. కొన్ని సందర్భాల్లో నైట్ డ్రెస్సులతో కూడా ఉండాల్సి వస్తుందని చెప్పుకొచ్చింది. కొన్ని ఈవెంట్లలో మేల్ స్పాన్సర్లతో కూర్చోవాల్సి వస్తుందని.. ధనవంతులైన స్పాన్సర్లను అలరించేలా తమపై ఒత్తిడి తెచ్చారని సంచలన ఆరోపణలు చేసింది. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో దీనిపై తీవ్ర చర్చ నెలకొంది. ఇక ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె ఆరోపణ ల్లో నిజానిజాలను తేల్చేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారిణి శిఖా గోయల్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మరో ఐపీఎస్ అధికారిణి రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయి శ్రీలతో కూడా ఉన్నారు. అయితే ఈ త్రిసభ్యకమిటీ ఇప్పటికే తమ దర్యాప్తును ప్రారంభించింది. పోటీల్లో పాల్గొన్న ఇతర యువతు లను విచారించి, వారి వాంగ్మూలాలను సేకరించ నుంది. అవసర మైతే వీడియో రికార్డింగ్ చేసి మిల్లా మాగీ ఆరోపణ ల్లో నిజమెంతో తెలుసుకో నుంది. ఆమె ఆరోపించిన విధంగా పోటీల సందర్భంగా నిర్వా హకుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేయనుంది.

## సాదాబైనామా అప్లికేషన్లపై ఏం చేద్దాంపాతవాటికే భూ భారతిలో పరిష్కారం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

తర్జనభర్జన పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల్లో భారీగా వస్తున్న సాదాబైనామా దరఖాస్తులు గత సర్కార్ లో పరిష్కారం కాక పెండింగ్లో ఉన్నవే 9.24 లక్షలు పాతవాటికి మాత్రమే పరిష్కారం చూపేలా భూ భారతి చట్టం కొత్తవి క్లియర్ చేయాలంటే చట్టంలో మార్పు తప్పదంటున్న ఆఫీసర్లు హైదరాబాద్. భూ భారతి కింద వివిధ భూ సమస్యలకు అప్లికేషన్లు తీ సుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తగా వస్తున్న సాదా బైనామా దరఖాస్తులు సమస్యగా మారాయి. వాటికి ఎలా పరిష్కారం చూపాలన్న దానిపై తర్జనభర్జన పడుతున్నది. ధరణి పోర్టల్ లోని పెండింగ్ లో ఉన్న 9.24 లక్షల సాదాబై నామా దరఖాస్తులను మాత్రమే పరిష్కరించేందుకు భూభారతి చట్టంలో ప్రత్యేక నిబంధన చేర్చారు. ఇప్పుడు రెవెన్యూ సదస్సుల్లో అదే స్థాయిలో సాదాబైనామాలకు కొత్తగా అప్లికేషన్లు వస్తున్నా యి. ఇప్పటికే నిర్వహించిన పైలట్ సదస్సుల్లో సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులే 30 శాతం దాకా వచ్చినట్లు తేలింది. వచ్చే నెల రెండో తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించనుంది. వీటిల్లోనూ పెద్ద స్థాయిలో సాదాబై నామా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. సాదాబైనామాలకు సంబంధించి పాతదరఖా స్తులకు మాత్రమే పరిష్కారం చూపుతామని భూభారతి చట్టంలో పొందుపర్చిన ప్రభుత్వం.. కొత్త సాదాబైనామా దరఖాస్తుల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు.

4 మండలాల్లోనే సాదాబైనామాలకు 3వేల అప్లికేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో భూ భారతి చట్టాన్ని తీసు కువచ్చింది. దీనికి సంబంధించిన అమలు మార్గదర్శకాలను గత నెలలో రిలీజ్ చేసింది. ఆ తర్వాత భూ భారతి చట్టం అమలు కోసం నేలకొండపల్లి, లింగంపేట, మద్దూర్, వెంకటాపూర్ను పైలట్ మండలాలుగా ఎంచుకున్నది.

కొత్త అప్లికేషన్లపై ఏం చేద్దాం

భూ సమస్యల పరిష్కారం కోసం ఈ మండలాల్లో రైతుల దగ్గర నుంచి అప్లికేషన్లు తీసుకున్నది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 నుంచి 30 వరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. నాలుగు మండలాల్లో 11 వేలపైన దరఖాస్తులు వివిధ సమస్యలపై వస్తే... అందులో దాదాపు మూడు వేల అప్లికేషన్లు సాదా బైనామాలకు సంబంధించినవే ఉన్నాయి.

ఇప్పుడు ఇంకో 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు ముగింపు దశకు చేరుకున్నాయి. వీటిల్లోనూ 30 శాతం అప్లికేషన్లు సాదాబైనామాల కిందవచ్చినవే ఉన్నాయి. ఇందులో గతంలో ఆన్ లైన్ లో తీసు కున్న పాత అప్లికేషన్లు కాకుండా కొత్తవే ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. కొత్త వాటిని పరిష్కరించే మార్గం లేకపోవడంతో ఇదే విషయాన్ని అధికారు లు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది.

ఐదేండ్ల నుంచి పెండింగ్

సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. 2020 నవంబర్ 10వరకు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు తీసుకుంటే తొమ్మిది లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. అయితే అప్పటి ఆర్వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టంలో సాదాబైనామా అంశాన్ని పొందుపరచకపోవడం తో ఆ దరఖాస్తుల పరిష్కరం సాధ్యం కాలేదు. అప్లి కేషన్లపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది. నాటి నుంచి ఈ సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది.

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76) ఫిర్యాదులు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:-జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 60 లక్షల రూపాయలతో బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాల ఆధునీకరణ -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**బొల్లారం: మే 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను 60 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో ఆధునికరిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాఠశాలలను పరిశీలించారు. సమస్యలను స్వయంగా పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో సౌకర్యాలు లేకపోవడం మూలంగా విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. 60 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో పాఠశాలను ఆధునికరించినందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా పాఠశాలకు పూర్తిస్థాయిలో రంగులు వేయడంతో పాటు.. గ్రౌండ్ లెవెలింగ్, క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, చంద్రారెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బంజారా ఐక్యత కోసం సంఘటితం కావాలి గోపాల్ పూర్, తీజ్ ప్రాంగణంలో సమావేశమైన బంజారా నాయకులు



హనుమకొండ జిల్లా మే 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయిన బంజారా లు ఐక్యం కావడంలో వెనుకబడుతున్నారు. అందువల్లనే జనాభా ప్రకారంగా రాజకీయంగా, ఆర్థికంగా ఉద్యోగ పరంగా వివిధ రంగాల్లో రావలసిన వాటా బంజారా బిడ్డలకు దక్కడం లేదు. ఇప్పటికే పనిచేస్తున్న అనేక సంఘాలు కొంతమేర విజయం సాధించిన మరింత ఐక్యత దిశగా ముందుకు వెళ్లవలసిన అవశ్యకతను గుర్తించి అన్ని బంజారా సంఘాల నాయకులను మరియు విద్యావంతులను, విద్యార్థులను, వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని బంజారా మహాశక్తిగా ఏర్పడడం కోసం ఈరోజు హనుమకొండ, గోపాలపూర్, తీజ్ ప్రాంగణంలో బంజారా విద్యావంతుల సమావేశము విఎన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు బంజారా ఐక్యత కావలసిన అవసరాన్ని ఆవశ్యకతను స్పష్టంగా పేర్కొన్నారు. మరొకసారి మేధో మధనం కోసం సమావేశం కావాలని తీర్మానించారు. ఈ సమావేశంలో డాక్టర్. బి బలరాం నాయక్, జాటోత్ కిషన్ నాయక్, బాదావత్ రాజు నాయక్, పాపావత్ రామేల్ నాయక్, బానోత్ జవహర్ నాయక్, ధరావత్ రామచంద్రనాయక్, తేజావత్ జవహర్లాల్ నాయక్, భూక్య చిన్న బాబు నాయక్, బానోత్ వెంకన్న నాయక్, రతన్ సింగ్ నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, రామ్ కుమార్ నాయక్, సిద్దు నాయక్, వెంకట్ నాయక్, లక్ష్మా నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న లావుడియా పల్లవి రాజు నాయక్ జర్నలిస్ట్....



వేములవాడ మే, 26నివాస్ న్యూస్ ప్రతినిధి:- వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం లో లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా పల్లవి రాజు నాయక్ సెహ్వాగ్ లకావత్ సుమన్ పాల్గొనడం జరిగింది వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమం ఆదివారం రోజు అయ్యగారు చే పూజ చేయించుకోవడం భక్తిశ్రద్ధలతో జరిగింది మరియు బద్ది పోచమ్మను దర్శించుకున్న లంబడా లైవ్ ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియ పల్లవి రాజు నాయక్ వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర దేవస్థానంలో పోచమ్మ గుడిలో దేవుని దర్శించుకోవడం విజయవంతంగా జరిగింది మాకు సహకరించిన దేవస్థానం భద్రత సిబ్బందులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మరియు జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్.....

## ఒడిశాలో కలిసిపోవాలని ఎమ్మెల్యే ఒత్తిడి

పార్వతీపురం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** వివాదాస్పద కొటియా గ్రామాల ప్రజలు ఒడిశాలో కలిసిపోవాలని, అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని కొరాపుట్ బిజెపి ఎమ్మెల్యే రఘురాం మత్స్యో కోరారు. ఆదివారం ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా కొటియా గ్రామానికి వివాదాస్పద గ్రామాల ప్రజలను పిలిపించారు. ఈ కార్యక్రమానికి ఎగువ శెంబి గ్రామానికి చెందిన గిరిజనులు తప్ప మిగిలిన గ్రామాల ప్రజలు హాజరయ్యారు. ఒడిశాలో ఉండి పోతే అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే రఘురాం మత్స్యో కోరారు. దీనికి హాజరైన పట్టు చెన్నూరు, పగుల చెన్నూరు, దూళిభద్ర, దిగువ శెంబి గ్రామాల గిరిజనులు తిరస్కరించారు. తాము ఆంధ్రాలోనే ఉంటామని స్పష్టం చేశారు.

# ఎవరు స్పందించొద్దు

**ఆలోచించి అడుగులు వేయాలి దుష్ప్రచారంపై కాదు**
**పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి**
**కవిత వ్యవహారంపై కేటీఆర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం**
**తనయుడిని ఫామ్‌హౌస్‌కు పిలిపించుకున్న తండ్రి**
**3 గంటలపాటు మంతనాలు కాళేశ్వరం నోటీసులపైనా చర్చ**
**జూన్ 1న అమెరికాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ**



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26

బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతుండగా.. ఈ అంశంపై పార్టీ నేతలెవరూ స్పందించవద్దని అధినేత కేసీఆర్ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సూచించినట్లు తెలిసింది. పార్టీలో వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలపై.. అంతర్గత విభేదాలంటూ ప్రచారం జరుగుతోందని, దీనిపై తొందరపడి స్పందించాల్సిన అవసరంలేదని అన్నట్లు సమాచారం. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ, తదనంతర పరిణామాలపై మూడు రోజులుగా చర్చ జరుగుతున్నా మౌనంగా ఉన్న కేసీఆర్.. ఆదివారం తన కుమారుడు కేటీఆర్‌ను ఎర్రవల్లిలోని ఫామ్హౌస్ కు పిలిపించుకున్నారు. మధ్యాహ్నం 2గంటలకు ఫామ్‌హౌస్ కు చేరుకున్న కేటీఆర్.. నేరుగా పై అంతస్తులో కేసీఆర్ ఉన్న గదికి వెళ్లినట్లు తెలిసింది. వీరి మధ్య దాదాపు 3గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధానంగా కవిత వ్యవహారంపైనే చర్చ జరిగినట్లు తెలుస్తోంది. దీంతోపాటు కాళేశ్వరం కమిషన్ నోటీసులు, పార్టీ అంతర్గత అంశాలు, త్వరలో చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా ఇరువురు చర్చించినట్లు సమాచారం. కాగా, పార్టీలో అంతర్గతంగా మాట్లాడుకోవాల్సిన అంశాలను బహిరంగపరచడంతో క్యాడర్‌లో గందరగోళం నెలకొందని వారు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. కవిత లేఖ గురించి ప్రెస్‌మీట్లు, ఇతర సమావేశాల్లో చర్చించవద్దని, సున్నితమైన విషయంపై ఆలోచించి అడుగులు వేయాలని కేసీఆర్ హితబోధ చేసినట్లు తెలిసింది.

పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలి..

వివిధ రకాలుగా జరుగుతున్న దుష్ప్రచారాలపై కాకుండా.. పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టాలని, ఇందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కేటీఆర్‌ను గులాబీ బాస్ ఆదేశించినట్లు తెలిసింది. త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటుచేసి సభ్యత్వ నమోదుకు సంబంధించిన మార్గదర్శకాలు ఇవ్వాలని పేర్కొన్నట్లు సమాచారం. జూన్ రెండో వారంలో పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. డిజిటల్ సభ్యత్వ నమోదుకు సాంకేతికంగా జరుగుతున్న ఏర్పాట్లు, రూపొందిస్తున్న యాప్ వివరాలపై కేసీఆర్ ఆరా తీశారని, పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారని తెలిసింది. కాగా, అమెరికాలోని డల్లాస్ లో జూన్ 1న జరిగే పార్టీ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు కేటీఆర్ ఈ నెల 28న హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో డల్లాస్ సభలో ప్రసంగించాల్సిన అంశాలు, సభ అనంతరం అక్కడి తెలంగాణ వారితో భేటీ కావడం వంటి అంశాలు కూడా ఇరువురి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకలను తెలంగాణ భవన్‌లో నిర్వహించాలన్న కేసీఆర్.. ఆ రోజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే బాధ్యతను శాసనమండలి ప్రతిపక్ష నేత, పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదనాచారికి అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

నోటీసులపై ఏం చేద్దాం?

జూన్ 5న కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాలని కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో.. దీనిపై ఏం చేయాలన్న అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని యోచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం.. జాతీయ స్థాయిలో, రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, వాటిపై బీఆర్ఎస్ స్పందిస్తున్న తీరుపై కూడా కేసీఆర్‌తో కేటీఆర్ భేటీలో చర్చకు వచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సుదీర్ఘ చర్చ అనంతరం సాయంత్రం 6గంటల సమయంలో కేటీఆర్ తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయారు. కాగా, కేటీఆర్ రాక సందర్భంగా ఫామ్‌హౌస్ లో సిబ్బంది అప్రమత్తమయ్యారు. పై అంతస్తులో కేసీఆర్‌తో మాట్లాడుతున్న సమయంలో ఎవరూ దరిదాపుల్లోకి వెళ్లలేదు. పైకి ఎవరూ రాకుండా ముందే హెచ్చరించినట్లు తెలిసింది.

## సర్పంచ్ ఆశావహులకు గుడ్ న్యూస్ చాయతీ ఎన్నికలపై కీలక ప్రకటన!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26

రాష్ట్ర వ్యాప్తంగా ఆశావహులు సర్పంచ్ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి 15 నెలలు కావొస్తుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రజలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఓ కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. జూన్ 2, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున లోకల్ ఎలక్షన్లపై సర్కార్ పెద్దలు లేదా సీఎం రేవంత్ రెడ్డ స్వయంగా కీలక ప్రకటన చేయనున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా జూన్ 5లోగా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన కూడా రావొచ్చని సమాచారం. అయితే, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో.. ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సీఎం సూచించనట్లుగా సమాచారం. మరోవైపు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తాయని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సర్పంచ్ ఎన్నికల్లో బుద్ధి చెబుతారంటూ విపక్ష పార్టీల నేతలు కామెంట్ చేస్తున్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్టర్?



ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ మే 26

లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు ఈరోజు వలవేసి నేరుగా పట్టుకున్నా రు. వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా.రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు పాల్గొన్నారు.

## శవం కోసం ఎదురుచూపు

**మావోయిస్ట్ భూమిక మృతదేహం అప్పగింతకు నిరాకరణ**
**నారాయణపూర్ ఆస్పత్రికి వెళ్లిన ఆమె తండ్రి, బంధువులు**




హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 26

అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మవోయిస్టు భూమిక అలియాస్ వన్నాడ విజయలక్ష్మి (38)మృతదేహాన్ని అప్పగించేందుకు ఆ రాష్ట్ర పోలీసులు నిరాకరించారు. ఆదివారం భూమిక తండ్రి వన్నాడ సాయిలుతో పాటు సమీప బంధువులు ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా ఆస్పత్రికి వెళ్లారు. అయితే భూమిక మృతదేహం అప్పగింతపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పోలీసులు చెప్పారని వారు తెలిపారు. మృతదేహాన్ని సోమవారం అప్పగిస్తారని భావిస్తున్నామని చెప్పారు.

## బీసీ నేతల కీలక సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి.న్యూ ఢిల్లీ: ఓబీసీ నేతల కీలక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హన్మంత్ రావ్ , అంజన్ కుమార్ యాదవ్ , మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , మెట్టు సాయి మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేపట్టాలని ఒత్తిడి తీసుకురావడం వల్లె కేంద్రం జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి, కేసి వేణుగోపాల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దేశంలో కులగణన చేపట్టిన తర్వాత తీసుకోవాల్సిన కార్యచరణ గురించి సమావేశంలో చర్చించారన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగులలో ఉత్సాహాన్ని నింపిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఏఎస్

### క్రికెట్ కప్పును కైవసం చేసుకున్న ఐటీడీఏ భద్రాచలం టీమ్







నివాస్ న్యూస్ పాల్వంచ

కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ మైదానములో ఐటీడీఏ భద్రాచలం అధికారులు మరియు సిబ్బంది ఏ టి డి ఓ ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే అధికారులతో పాటు తన సిబ్బంది ప్రతిరోజు కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రముఖులకు మరియు గిరిజన ప్రజలకు వారికి కావలసిన పనులు చేసి పెట్టి విధినిర్వణంలో అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, ఉద్యోగస్తులకు అప్పుడప్పుడు ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన మేధాశక్తి పెరిగి విధినిర్వహణలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి క్రీడలు దోహదం చేస్తాయని పి ఓ అన్నారు.గిరిజనులకు సేవలు చేస్తున్న ఉద్యోగులలో ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని నింపాలని నూతన వరవడిని తీసుకురావడం మరియు ఉద్యోగుల నైపుణ్యాలను వెలికితీయడానికి మంచి టోర్నమెంట్స్ ఏర్పాటు చేసినందుకు ఉద్యోగస్తులు ఆయనకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఏటీడీవోల జోన్లుగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో హోరా హోరీగా జరిగిన ఈ టోర్నమెంట్ లో భద్రాచలం ఏ టి డి ఓ టీం పై ఐటీడీఏ భద్రాచలం పీవో క్రికెట్ టీం కప్పును సొంతం చేసుకుంది.టీం రన్నర్ గా ఏ టి డి ఓ భద్రాచలం టీం నిలిచింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రామారావు,వెంకటేశ్వర్లు అంపైర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు,నూతన ఎ సి ఎం ఓ కీసరి రమేష్,డిప్యూటీ వార్డెన్ శంకర్,ఎం.బాలు, పి.వెంకటేశ్వర్లు, హరికృష్ణ, వార్డెన్ కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా.బీటీఎం సేవా ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం.





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నేరడగం గ్రామం.బీటీఎం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం నేరడగం గ్రామంలోని శ్రీ సిద్ధలింగేశ్వర మఠంలో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మక్తల్ ప్రాంతం, మాగనూరు మరియు కృష్ణ మండలాల్లోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మంచి మార్కులు మరియు స్కూల్ టాపర్లు, మండల్ టాపర్లు గా నిలిచిన 150కుపైగా విద్యార్థులను (విద్యార్థులు – విద్యార్థినులు) గుర్తించి, బీటీఎం సేవా ఫౌండేషన్ తరపున శాలువాతో సన్మానించి, ప్రతిభా పురస్కారాలు మరియు మెమెంటోలు శ్రీ శ్రీ శ్రీ పంచమ సిద్ధలింగ మహా స్వామీజీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు: సయ్యద్ మోహిత్ మోటివేషనల్ స్పీకర్, ముడుమల్ శివరాజ్ పటేల్ కృష్ణ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు అడ్వకేట్ అయ్యప్ప మరికల్ ఎల్లారెడ్డి మాగనూరు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు, నేరడగం రాఘవేంద్ర రేటడ్ హెచ్ఎం భాస్కర్ రేటడ్ హెచ్ఎం. సునీత ప్రిన్సిపాల్, సిద్ధలింగేశ్వర విద్యాలయం, నేరడగం వెంకటేష్ ప్రిన్సిపాల్, మేరీ మెమోరియల్ హై స్కూల్, గుడెబల్లూర్ బాలరాజు రెడ్డి ప్రిన్సిపాల్, రేడియంట్ స్కూల్, మక్తల్ జగన్మోహన్ రెడ్డి పంచశీల విద్యాలయం, మక్తల్ జగదీష్ పి ఈ టి, అక్షర స్కూల్, మక్తల్ నరసింహులు కరస్పాండెంట్, సాయి జ్యోతి హై స్కూల్, మక్తల్ డి.శేఖర్ .ప్రధానోపాధ్యాయులు,ఎంపీపీస్ ముడుమల్. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమానికి మరింత శోభమయంను చేకూర్చారు. కార్యక్రమ అనంతరం భోజనం వసతి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు భోజన వసతిని సద్వినియోగం చేసుకున్నారు. ఈ ప్రథమ వార్షికోత్సవం విద్యార్థుల ప్రతిభను గుర్తించే గొప్ప వేదికగా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని విద్యా మరియు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా యువతలో స్ఫూర్తిని నింపడమే మా బీటీఎం సేవా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే26



రెండు కార్లు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శివారులోని నస్తూరి పల్లి గ్రామం వద్ద ఆదివారం సాయంత్రంచోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న దుర్గోజి కుటుంబ సభ్యులు 9 మందితో కలిసి కారులో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లి తిరిగి వస్తుండగా. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన రేషన్ డీలర్ లక్ష్మీనరసింహా రావు కుటుంబం ఐదుగురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో కాళేశ్వరం వెళుతు న్నారు. ఈ క్రమంలో కాటారం– నస్తూరుపల్లి మార్గమధ్యంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి, దీంతో తవేరా వాహనంలో ప్రయాణిస్తున్న రేషన్ డీలర్ లక్ష్మీనారాయణ రావు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, కాటారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అంబు లెన్స్ లో భూపాలపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ వాహనంలో చిక్కు కోగా జేసీబీ సహాయంతో అతన్ని బయటకు తీశా రు అనంతరం పోలీస్ వాహనంలో ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ క్రమంలో వీరిని వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా కాటారం పోలీసులు జేసీబీ సహాయంతో రెండు కార్ లను రోడ్డుపై నుండి ప్రక్కకు జరిపించారు. కియా కార్లో ప్రయాణిస్తున్న భక్తులు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు కారు లోని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో ప్రమాదం నుండి తప్పించు కున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు కాటారం పోలీసులు తెలిపారు

## సాధారణ టిడిపి కార్యకర్త టీ కొట్టుకి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకి

కుప్పం నివాస్ న్యూస్ మే 26



కుప్పం నియోజకవర్గం శాంతిపురానికి చెందిన సాధారణ టీడీపీ కార్యకర్త చెంగాచారి టీకొట్టుకి అకస్మాత్తుగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. టీ తాగి కార్యకర్తతో మాట్లాడారు లోకేష్. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకు ఇచ్చే విలువకు ఇదొక నిదర్శనం.

# ఘనంగా బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్.ఈశ్వర్ యాదవ్ జన్మదిన వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వర్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారిని పూలమాల శాలువా కప్పి సత్కరించి కేకు కట్ చేయించడం జరిగినది కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ జగ్గలి రాములు ఎరుకలీ మొగిలప్ప మాజీ ఎంపిటిసి ఆసిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్ల శంకరు సుదర్శన్ గౌడ్ రామకృష్ణారెడ్డి ఎలిగండ్ల బాలప్ప ఎండి మనఆన్ పారేవుల లక్ష్మణు నర్సింహులు హనుమంతు కర్ని వెంకటయ్య ఇతరులు పాల్గొన్నారు

# తిరుమలకు పోటెత్తిన భక్తులు



**తిరుమల నివాస్ న్యూస్ మే 26**

ఏపీలో వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య నాలుగు రోజులుగా పెరిగింది. ఫలితంగా ఆదివారం వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రస్తుతం సర్వదర్శనానికి 18 గంటలు పడుతోంది. గత మూడు రోజుల్లో దాదాపు 2.5 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా, శనివారం ఒక్కరోజే 90,211 మంది దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.


# రాత్రి పబ్‌లో పార్టీ..తెల్లవారేసరికి యువకుడు అనుమానాస్పద మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

హైదరాబాద్ - కొండాపూర్ క్వాక్ పబ్‌లో స్నేహితులతో పార్టీ ముగించుకొని అపార్ట్‌మెంట్‌కు వచ్చి మరోసారి మద్యం సేవించిన హర్షవర్ధన్ తెల్లవారుజామున హర్షవర్ధన్‌కు విపరీతంగా వాంతులు హర్షవర్ధన్‌ని ఆస్పత్రికి తరలించిన స్నేహితులు, చికిత్సపొందుతూ మృతి సికింద్రాబాద్‌లోని ఓ ఏసి కంపెనీలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న హర్షవర్ధన్ ఏఐజి ఆస్పత్రికి తరలించిన స్నేహితులు.. చికిత్స పొందుతూ హర్షవర్ధన్ మృతి అనుమానాస్పద స్థితిలో మృతి కింద కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు

# ఏపీ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం



**అమరావతి నివాస్ న్యూస్ మే 26**


ఏపీ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఈ నెల 21న అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అడ్వైజరీని ఉపసంహరించుకుంది. కొవిడ్ పరిస్థితులను ప్రతిరోజూ డి ఎం హెచ్ ఓ పర్యవేక్షించాలని, ప్రతి కేసును వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. వైద్య ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైద్యఆరోగ్యశాఖ కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

# దేశ సమైక్యతను కాపాడుకోవాలి

గుంటూరు : కుల, మతాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచిన ప్రజల ఐక్యతా స్ఫూర్తిని రానున్న కాలంలోనూ కొనసాగించాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా వ్యతిరేకించాల్సిందేనని అన్నారు. పహల్గాం దాడి, అనంతరం పాక్‌పై యుద్ధం, అమెరికా ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో సమైక్యతా యాత్ర నిర్వహించారు.

# డీఎస్పీ రవీందర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఘన సన్మాన సభ





**పటాన్‌చెరు: మే 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం శ్రీ కన్వెన్షన్ హాల్ లో డీఎస్పీ శ్రీ రవీందర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించబడింది. పటాన్‌చెరు డీఎస్పీగా తన పదవీకాలాన్ని పూర్తి చేసి బదిలీ అయిన రవీందర్ రెడ్డి ప్రజాసేవా కృషికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఆయనను కాట దంపతులు కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ, రవీందర్ రెడ్డి విధినిష్ఠతో, ప్రజలతో సమన్వయంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు, అని ప్రశంసించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు హాజరై, రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. ఆయన ప్రజలతో పాటు పోలీసు వ్యవస్థకు చేసిన కృషి, క్రమశిక్షణ, నిబద్ధత యావత్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సన్మాన సభకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా ప్రతినిధులు హాజరై, సభను మరింత విశిష్టంగా మార్చారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్?



**అమరావతి నివాస్ న్యూస్ మే 26**

ఎట్టకేలకు వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు రేంజ్ పోలీసులు బెంగళూరులో కాకాణిని అరెస్ట్ చేశారు. క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. సుమారు 2 నెలలుగా కాకాణి పరారీలో ఉన్నారు. ఆయన కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ముమ్మరంగా గాలించాయి. ఇప్పటికే ముందస్తు బెయిల్ విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టులలో కాకాణికి చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ పిటిషన్లను కోర్టులు కొట్టివేశాయి. పోలీసులు కాకాణిని బెంగళూరు నుంచి ఏపీకి తీసుకొస్తున్నా రు.క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ4గా ఉన్నారు. ఈ కేసులో పోలీసులు ఆయనకు పలుమార్లు నోటీసులు ఇచ్చారు. విచారణకు రావాలని కోరారు. కానీ, కాకాణి విచారణకు రాలేదు. అంతేకాదు అజ్ఞా తంలోకి వెళ్లిపోయారు. కేసుల నుంచి రక్షణ పొందేందుకు ఆయన కోర్టులను ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ పిటిషన్ కోసం విఫలయత్నాలు చేశారు. హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ, ఆ ప్రయత్నా లన్నీ విఫలమయ్యాయి. కాకాణి వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కూడా కొట్టివేయడం తో ఆయన దారులన్నీ మూసుకుపోయాయి. దాదాపు 2 నెలలుగా పరారీలో ఉన్న కాకాణిని పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలించారు. ఈ క్రమంలో ఆయన బెంగళూరులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి వెళ్లి కాకాణిని అదుపులోకి తీసుకున్నారు.

# పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళ దారుణ హత్య?



**రాజన్న జిల్లా నివాస్ న్యూస్ మే26**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అతి సమీపంలో మల్లవ్వ అనే మహిళను ఈరోజు అతి కిరాతకంగా హత్య చేశారు. చందుర్తి మండలానికి చెందిన బొల్లు మల్లవ్వ,(60)అనే మహిళ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రధాన రహదారిపై అతి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయి నట్టు తెలిసింది, భూ తగాదాలే ఈ హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి ఉంది.

# మొదటి పేజీ తరువాయి

# ప్రాధాన్యమిస్తే సరే కాదంటే కొత్త పార్టీ

ఆమె డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం ఎర్రవల్లిలో కేసీఆర్ ఫాంహౌజ్‌లో ఉన్న ఇద్దరు ముగ్గురితో కవిత ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. లేఖలో కవిత పేర్కొన్న అంశాల్లో తప్పేముందన్న నేతలు లేకపోలేదు. కవిత లేఖ విషయంలో ఎవ్వరూ నోరెత్తవద్దన్న అధిష్ఠానం ఆదేశాల మేరకు అంతా గప్‌చుపగా ఉన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు ఎంతో విలువైనవని మాత్రం అంటున్నారు. కేసీఆర్ కోటరీ విషయంలో కవిత ప్రస్తావించిన అంశాలపై బహిరంగంగా మీడియాతో మాట్లాడే ధైర్యం ఏ ఒక్కరూ చేయలేక పోతున్నారు. శనివారం నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎంపీపీ కవిత లేఖలో ప్రస్తావించిన అంశాలు సరైనవేననీ, దానిపై అధిష్ఠానం సీరియెసగా చర్చించాల్సిందేనని పిలుపునిచ్చారు. బీఆర్ఎసలో కవిత అంశంపై ఒక్క కేటీఆర్ తప్ప మిగిలిన వాళ్లు అంతా మౌనముద్ర దాల్చారు. కేటీఆర్ కూడా కేసీఆర్ ఆదేశాల మేరకే కవిత అంశంపై స్పందించారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ అంతర్గత విషయాలను అంతర్గతంగానే మాట్లాడాలని చెప్పడం ద్వారా కవిత వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. ఒక రకంగా కవిత బహిరంగంగా అలా మాట్లాడటం సరికాదన్న ధోరణితో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు కేటీఆర్ వ్యాఖ్యల ద్వారా తేటతెల్లమైందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

శనివారమంతా ఇంటికే పరిమితం

శుక్రవారం రాత్రి విదేశాల నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత శనివారమంతా ఇంటికే పరిమితమయ్యారు. బయటకు రాలేదు.ప్రయాణ బడలిక కారణంగాకొంత సేపు కవిత విశ్రాంతి తీసుకున్నారని సన్నిహితులు వెల్లడించారు. ఎవర్నీ కలిసేందుకు కవిత ఇష్టపడలేదని తెలిపారు. ఆమె ఎవరికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని జాగృతి వర్గాలు వెల్లడించాయి. తన భర్త అనిల్ తరఫున బంధువులే పెద్ద సంఖ్యలో వచ్చినట్లు తెలుస్తోందివారితో కొంతసేపు మంతనాలు జరిపినట్లు సమాచారం.

# నిన్న జగన్.. నేడు కేటీఆర్.. అన్నలు వదిలేసిన 'బాణాలు'



హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 26 దేశంలో కుటుంబ రాజకీయాలు కాంగ్రెస్ మినహా ఎక్కువగా ప్రాంతీయ పార్టీల్లో కనిపిస్తాయి. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, వైసీపీ, తెలంగాణలో బీఆర్ఎస్ ఇలా అనేక కుటుంబ పార్టీలు ఉన్నాయి. కీలక పదవులన్నీ కుటుంబ సభ్యులకే దక్కుతాయి. అయితే ఈ క్రమంలో పదవుల, ఆస్తుల విషయంలో గొడవలతో విడిపోయిన సందర్భాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇదే విషయంలో ఇద్దరు కీలక నేతలు.. తమ ఎదుగుదలకు కృషి చేసిన చెల్లెళలను పక్కడ పెట్టేశారు.

షర్మిలను దూరం కొట్టిన జగన్..

2019లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. అంతకు ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర, జగన్ జైల్లో ఉన్నప్పుడు ఆయన చెల్లెలు వైఎస్.షర్మిల చేపట్టిన పాదయాత్ర ఎంతో ఉపయోగపడింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ సీఎం అయ్యారు. అన్నయ్య తన కష్టానికి గుర్తింపు ఇస్తాడని షర్మిల ఆశించారు. కానీ, అధికారంలో ఉండగానే తల్లిని, చెల్లిని దూరం పెట్టారు. అధికారంలో జోక్యం చేసుకునే అవకాశం ఇవ్వలేదు. కనీసం ఏ పదవి కూడా అప్పగించలేదు. దీంతో అలిగిన షర్మిల ఆంధ్రాను వీడారు. తెలంగాణకు వచ్చి సొంత పార్

# ఢిల్లీలో వారంలోనే వంద మందికి కొవిడ్ పాజిటివ్

## భారత్‌లో వెయ్యి దాటిన యాక్టివ్ కేసులు కేరళలో అత్యధికంగా 430 మందికి,




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

మహారాష్ట్రలో 209 మందికి వైరస్ కొవిడ్‌తో మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు మృతి దేశ రాజధాని ఢిల్లీలో కొవిడ్ మహమ్మారి మరోసారి కలకలం రేపుతోంది. వారం రోజుల్లో నగరంలో వందకు పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న ఈ వైరస్ మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,009కి చేరినట్లు కేంద్ర కొవిడ్-19 సమాచార నివేదిక వెల్లడించింది. ఒక్క ఢిల్లీలోనే 104 యాక్టివ్ కేసులు ఉండగా, వీటిలో 99 కేసులు గత వారం రోజుల్లోనే నమోదవడం గమనార్హం. రాష్ట్రాల వారీగా కేరళలో 430 మంది, మహారాష్ట్రలో 209 మంది, ఢిల్లీలో 104 మంది కొవిడ్ బాధితులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గుజరాత్‌లో 83, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 12 చొప్పున యాక్టివ్ కేసులు నమోదయ్యాయని తెలిపింది. కొవిడ్ కారణంగా మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. అయితే, అండమాన్ నికోబార్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ వంటి రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ఒక్క యాక్టివ్ కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

# ఏజెన్సీ ప్రాంత రైతులకు సాగునీరును అందించాలి : సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు శివ నాయక్

## ప్రాజెక్టుల రీ డిజైన్ వల్ల రైతులకు భారీ నష్టం

**నివాస్ న్యూస్ పాల్వంచ**

సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ ద్వారా భద్రాది జిల్లా మరియు ఇల్లందు నియోజకవర్గ ప్రజల అవసరాల నిమిత్తం ఏజెన్సీ లో ప్రవహించే గోదావరి నదీ జలాలు ఏజెన్సీ ప్రాంత సాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, దానివల్ల జిల్లా సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. గత పాలకుల చేసిన డిజైన్ మార్పుల వల్ల ఇల్లెందు నియోజకవర్గానికి ఏజెన్సీ ప్రాంతానికి చుక్క సాగు నీరు వచ్చే పరిస్థితి లేదని ఏజెన్సీ రైతాంగం ఏం పాపం చేశారని పాలకులు వివక్షత చూపిస్తున్నారనీ శివ నాయక్ ఆరోపించారు.ప్రాజెక్టుల పేర్లను మారుస్తూ వస్తున్న ప్రభుత్వం గత మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ దానిని సీతారాం ప్రాజెక్టుగా నామకరణం చేసి రోళ్లపాడు చెరువు వద్ద శంకుస్థాపన చేసారు. మొదట ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రారంభించారు.కాని పాలకులు స్వార్థపూరిత ఆలోచనలతో ప్రాజెక్టు డిజైన్లను మార్పులు చేస్తూ ఏజెన్సీ ప్రాంతానికి చుక్క నీరు రాకుండా చేస్తున్నారనీ,ప్రస్తుతం ఇప్పుడు ఉన్న డిజైన్ వల్ల మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకునీరు అందిస్తామని తర్వాత దశలో మిగతా ప్రాంతాలకు వర్తింప చేస్తామని టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు,కాని 26 మండలాలలో 16 మండలాలు ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ మైదాన ప్రాంత 10 మండలాల ఆయకట్టులో సగం కూడా ఉండదు. సీతారాం ప్రాజెక్టు కింద పేర్కొన్న ఆయకట్టలో మూడింట రెండువంతులు



పాత ఆయకట్ట స్థితికరణకే కెటాయించారు మొత్తం 674,387 ఎకరాల సాగు ప్రతిపాదనతో డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టలో 4,60,000ఎక రాలు ప్రస్తుత ఖమ్మం జిల్లా పరిధిలోనివే. మిగత 3,24,387 ఎకరాలు పాత ఆయకట్ట స్టిరీకరణ కోసమే డిజైన్ చేశారు. క్రమక్రమంగా మారుతూ వస్తున్న డిజైన్ల వల్ల ఏజెన్సీ ప్రాంత రైతులకు తీరని ద్రోహం చేస్తున్నారు.చట్టాలు ప్రాజెక్టుల కింద నష్టపోతున్న వారిని ప్రథమ లబ్ధిదారులుగా గుర్తించాలని చెబుతున్నా పాలకులుదానిని పెడచెవిన పెడుతున్నారు.గోదావరినది జాలాలను కృష్ణానది ఆయకట్ట గ్యారెంటీ కోసం తీసుకెళ్లడం కంటేముందు.ఇల్లందు నియోజకవర్గ ప్రాంతనికి సాగునీరు అవసరాలు తీర్చాలని ఆ తరువాతే బయటి ప్రాంతాలకి తీసుకెళ్లాలని ఏజెన్సీ రైతాంగం ప్రతిఘటిస్తుంది. జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులు దీనిపై స్పందించి వెంటనే రైతులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శివ నాయక్,రాష్ట్ర నాయకులు ధరావతు కృష్ణ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు బట్టు హుస్సేన్, నాయక్,వంశీ నాయక్,రాజు నాయక్,విజయ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం బైక్ పై వెళ్తున్న కుటుంబం మీద విద్యుత్ తీగ పడి ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు



**మేడ్చల్ జిల్లా నివాస్ న్యూస్ మే 26**

మేడ్చల్ జిల్లా కీసర నాగారం మున్సిపాలిటీ పరిధిలో దంపతులు సురేష్, మౌనిక, మూడేళ్ల బాబు శ్రేయాస్‌తో కలిసి బైక్‌పై వెళ్తుండగా ఈదురు గాలులకు తెగిపడ్డ విద్యుత్ తీగ తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మౌనిక మృతి.. సురేష్, బాబు శ్రేయాస్‌ల పరిస్థితి విషమం.


## ఏపీ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం




**అమరావతి నివాస్ న్యూస్ మే 26**

ఏపీ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఈ నెల 21న అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అడ్వైజరీని ఉపసంహరించుకుంది. కొవిడ్ పరిస్థితులను ప్రతిరోజూ డి ఎం. హెచ్. ఓ పర్యవేక్షించాలని, ప్రతి కేసును వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. వైద్య ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైద్యఆరోగ్యశాఖ కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

## వైఎస్సార్ జిల్లా పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
The Andhra Pradesh Districts (Formation) Act, 1974- Change of name of Y.S.R. District as "Y.S.R. Kadapa District"- Final Notification-Orders-Issued.

REVENUE (LANDS.IV) DEPARTMENT

G.O.MS.No. 170 Dated: 26-05-2025
Read the following:

1.G.O.Ms.No.613, Revenue (DA) Department, Dated:05.10.2009
2.From the District Collector, Y.S.R.District,Ref.No.A5/2028/2024, Dated:24.02.2025
3.G.O.Ms.No.99, Revenue (Lands.IV) Department, Dated:20.03.2025
4.From the District Collector, Y.S.R District, Ref.No.A5/2028/2024, Dated:29.04.2025.

**ORDER:**

The appended notification shall be published in Extra-Ordinary issue of Andhra Pradesh Gazette, Dated:26.05.2025

2. The Commissioner of Printing, Stationery and Stores Purchase, Andhra Pradesh State, Vijayawada is requested to publish final notification and furnish (100) copies of the Gazette notification for the use of the Government.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G.JAYALAKSHMI
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT(FAC)

To
The Commissioner of Printing, Stationery and Stores Purchase, Andhra Pradesh State, Vijayawada.
The Chief Commissioner of Land Administration, A.P., Mangalagiri.
The Collector, Y.S.R. Kadapa District.
The Director of Census Operations, A.P., Vijayawada
The Accountant General, A.P., Vijayawada.
The Director of Treasuries and Accounts, A.P., Mangalagiri.
The District Treasury Officer, Y.S.R. Kadapa District, Kadapa.
All Departments of A.P., Secretariat, Amaravati
All District Collectors.
All Heads of the Departments.
The General Administration (Cabinet) Department.
The General Administration (Elections) Department.
The Commissioner of Information and Public Relations, A.P., Vijayawada

P.T.O.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 26**

వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం.


## నేడు కడపకు సీఎం చంద్రబాబు,




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 26**

మంత్రి లోకేష్ రేపటి నుంచి కడప వేదికగా టీడీపీ మహానాడు ఇప్పటికే టీడీపీ మహానాడుకు పూర్తయిన ఏర్పాట్లు పబ్బాపురంలో 150 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు నిర్వహణ కటౌట్లు, ఫ్లెక్సీలతో పసుపు మయమైన కడప, కమలాపురం.

## కేబినెట్ విస్తరణకు. రాహుల్ ఆమోదమే తరువాయి! రేపు (మే 27) పీసీసీ కార్యవర్గం ఖరారు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

పీసీసీలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు! = వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే? దాదాపు కొలిక్కి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం హైదరాబాద్: రాష్ట్ర కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైంది. రేపు క్లారిటీ వస్తుందని అందరూ భావించారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజీబిజీగా ఉండటంతో మంత్రి వర్గ విస్తరణ రేపు ఉండకపోవచ్చని తెలుస్తోంది. పీసీసీ కార్యవర్గంపై ఇప్పటికే ఒక క్లారిటీ ఉంది. పీసీసీ కార్యవర్గాన్ని ఫైనల్ చేసే అవకాశం ఉంది. ఢిల్లీలో రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ బిజీబిజీగా గడుపుతున్నారు. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. దీంతో రేవంత్, మహేశ్ కుమార్ వరుసగా కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ అవుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కొత్తగా మంత్రివర్గంలో చోటుదక్కించుకునే ఆ లక్కీ సిక్స్ హ్యాండ్స్ ఎవరనే చర్చ నడుస్తోంది. రేసులో వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్ వెంకటస్వామి, రాజగోపాల్ రెడ్డి, పీ సుదర్శన్ రెడ్డి పేర్లు వినిపిస్తుండగా ప్రస్తుతం ఎమ్మెల్సీ, సినీనటి విజయశాంతి పేరు కూడా తెరమీదకు వచ్చింది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి తనకు కేటాయించాలని ఆమె అధినాయకత్వాన్ని కోరుతున్నట్టు సమాచారం. మూడు రోజుల క్రితం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయుగ్ సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకు ప్రధాని, మంత్రులను కలుస్తున్నారు. నిన్న (May 25) సాయంత్రం కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ని వీరు కలిశారు. సుమారు గంట పాటు చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించినట్లు సమాచారం. అయితే రాష్ట్ర కేబినెట్ పై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చినప్పటికీ రాహుల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. ఆయన వచ్చి ఫైనల్ చేస్తేనే లక్కీ సిక్స్ ఎవరనేది తేలుతుంది.

## తెలంగాణ గ్రామాల్లో మళ్లీ ఎన్నికల సందడి పంచాయతీ ఎన్నికలపై కీలక అప్డేట్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

పంచాయతీ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల పంచాయతీ రాజ్ శాఖపై నిర్వహించిన సమీక్షలో ఈ అంశం ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలోని పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది గడుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయి. ఈ నేపథ్యంలో, వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, యువ వికాసం వంటి పథకాలు ఎన్నికలకు అనుకూల వాతావరణం కల్పిస్తాయని సర్కార్ భావిస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో సానుకూల స్పందన కలిగించడంతో, ఎన్నికల నిర్వహణకు ఇది సరైన సమయమని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రకటన రాష్ట్ర ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బెంగళూరులో రేవ్ పార్టీ 31 మంది అరెస్ట్



**బెంగళూరు/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26**

దేవనహళ్లి సమీపంలోని ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీని భగ్నం చేసిన పోలీసులు ఏడుగురు యువతులు సహా 31 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కొకైన్, హషీష్, హైడ్రో గంజాయి వంటి మాదక ద్రవ్యాలు స్వాధీనం అందరూ ఐటీ ఉద్యోగులుగా గుర్తించిన పోలీసులు నిందితులపై నార్కోటిక్స్ యాక్ట్ కింద కేసులు నమోదు.

# మేము సైతం నీలం కోసం

-రాష్ట్ర వ్యాప్తంగా నీలం మధు కు మద్దతుగా సోషల్ మీడియా టీం లు.
-ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామాల వారిగా కమిటీలు.
-అభినందించిన నీలం మధు.





**పటాన్ చేరు: మే 26 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో పయనిస్తున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా యువత మేము సైతం నీలం కు తోడుగా అంటూ ముందుకు వచ్చింది. సామాజిక న్యాయం, బహుజనుల ఐక్యత కోసం పోరాటం చేస్తున్న నీలం మధుకు తాము తోడుంటామని 33 జిల్లాల యువకులు కదిలారు. కాంగ్రెస్ పార్టీ మరియు నీలం మధు సేవలను విస్తృతంగా ప్రజా క్షేత్రంలో కి తీసుకుని వెళ్లేందుకు యువకులు స్వచ్ఛందంగా సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో పాటు 119 నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారిగా సోషల్ మీడియా టీం లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 21 జిల్లాలలో నీలం మధు అభిమానులు జిల్లా సోషల్ మీడియా కమిటీలు ఏర్పాటు చేయగా సోమవారం మూడు జిల్లాలు సిద్దిపేట, సూర్యాపేట, కామారెడ్డిలకు చెందిన యువత నీలం మధును మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీల రిజర్వేషన్లతో పాటు ఎస్ సీ వర్గీకరణ కలను సాకారం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో నీలం మధు నడుస్తూ సామాజిక న్యాయం సాధించే దిశగా చేస్తున్న పోరాటాన్ని యువత స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వానికి,నీలం మధు కి మద్దతు గా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. తన మీద ప్రేమ అభిమానలతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా టీం లు ఏర్పాటు చేస్తున్నందుకు నీలం మధు వారిని అభినందించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సేవ కార్యక్రమాలలో సైతం మీరంతా పాలుపంచుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్, రంజిత్, అశోక్ ముదిరాజ్, సిద్దిపేట శేఖర్, సూర్యాపేట కరుణాకర్, కామారెడ్డి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ మా పెద్దన్న ఆయన తిడితే మేము పడతాము

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 26**

పవన్ కల్యాణ్ సినిమాను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు మీడియా వల్ల జరిగిన మిస్ కమ్యూనికేషన్ కారణంగానే పవన్ కల్యాణ్ హర్ట్ అయ్యాడు ఇండస్ట్రీకి ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దగ్గరకే వెళ్ళాలి 9 రోజులుగా జరుగుతున్న విషయాలకు ముగింపు పెట్టినందుకు ఏపీ మంత్రి కందుల దుర్గేష్ కి ధన్యవాదాలు ఈ నెల 30వ తేదీన జరిగే యాక్షన్ కమిటీ మీటింగ్ లో ఎగ్జిబిటర్స్ సమస్యలు అన్ని చర్చిస్తాము : సినీ నిర్మాత దిల్ రాజు



## పుష్కరాలకు వెళ్లి వస్తున్న ప్రైవేట్ బస్సు దగ్ధం


భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 26 కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు వెళ్లివస్తున్న ప్రైవేట్ బస్సు దగ్ధం మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు బస్సులో చెలరేగిన మంటలు సిరిసిల్ల నుండి కాళేశ్వరం కు వచ్చిన భక్తులు పుష్కర స్నానం ఆచరించి తిరిగి వెళ్తుండగా ప్రమాదం బస్సులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి బస్సు దగ్ధం ఘటన స్థలానికి రెండు అగ్ని మాపక యంత్రాలు చేరుకొని మంటలు అర్పిన సిబ్బంది ప్రయాణికులు అంతా సురక్షితం




## కానిస్టేబుల్ పై దాడి తెనాలిలో రౌడీ షీటర్ అనుచరులకు అరికాలి కోటింగ్ ఇచ్చిన పోలీసులు వీడియో వైరల్

**తెనాలి నివాస్ న్యూస్ మే 26**

కానిస్టేబుల్ పై దాడి చేశారని యువకులను నడిరోడ్డుపై పోలీసులు శిక్షించడం చర్చనీయాంశంగా మారింది. రౌడీ షీటర్ అనుచరులు కానిస్టేబుల్ పై దాడి చేశారని అరికాలిపై లాఠీతో కొడుతున్న వీడియో వైరల్ గా మారింది. తప్పయ్యిందో సారో.. అని మొత్తుకున్నా కూడా యువకులకు అరికాలి కోటింగ్ ఇవ్వటం గుంటూరు జిల్లా తెనాలిలో సంచలనం సృష్టిస్తోంది నెల రోజుల క్రితం రౌడీ షీటర్ లడ్డూ అనుచరులు ఐతానగర్ లో తనను దాడి చేశారని కానిస్టేబుల్ చిరంజీవి ఫిర్యాదు చేశాడు. రౌడీషీటర్ లడ్డూ అనుచరులు అయిన విక్టర్, బాబూలాల్, రాకేష్.. గంజాయి మత్తులో కానిస్టేబుల్ పై దాడి చేశారని కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన తెనాలి టూ టౌన్ పోలీసులు.. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను ఐతానగర్ తీసుకెళ్లి నడిరోడ్డుపై అరికాలి కోటింగ్ ఇచ్చారు పోలీసులు ఇచ్చారు. అందరూ చూస్తుండగా నడిరోడ్డుపై కూర్చోబెట్టి.. అరికాళ్లపై లాఠీలతో చితకబాదారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ కేసులో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. రౌడీ షీటర్ అనుచరులు అకారణంగా దాడికి దిగారని.. కానిస్టేబుల్ కంప్లైంట్ తో పోలీసులు నడిరోడ్డుపై వాళ్లకు బుద్ధి చెప్పారని కొందరు



అంటున్నారు. మరో వాదన ఏంటంటే.. చిరంజీవి అనే కానిస్టేబుల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తుంటాడు. అయితే 2 టౌన్ పరిధిలోకి వచ్చి యువకులను డబ్బులు ఇవ్వమని అడిగాడని.. ఇవ్వకపోతే అక్రమ కేసులు పెడతానని బెదిరించారని, ఈ క్రమంలోనే వాదన జరిగిందని మరికొందరు చెబుతున్నారు. దీంతో యువకులపై అక్రమ కేసులు పెట్టినట్లు కొందరు చెబుతున్నారు. దీనిపై పూర్తి విచారణ జరిపితే గాని అసలు నిజం బయటపడదు.

## గోతులుపడిన గణపవరం విప్పర్రు రహదారిని బాగు చేయాలి

గణపవరం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** గణపవరం నుండి విప్పర్రు కు వెళ్ళేరహదారి పూర్తిగా గోతులతో నడవడానికి వీలులేని విదంగా ఉన్నప్పటికీ రోడ్డుభవనాల శాఖాదికారులు పట్టిపట్టనట్లు వ్యవరిస్తున్నారని స్తానికులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గణపవరం పంచాయతీ పరిదిలోగల ఈ రహదారి చినరామచంద్రపురం గణపవరం ప్రాంత వాసులు రైతులు తమ వరిపోలాలకు ప్రతీరోజు వెళ్ళవలిసిన అవసరం ఉంది. ఈరహదారి నిర్మాణం చేసి పది సంవత్సరాలు అయినప్పటికీ మరల రహదారికి మరమత్తులు చేయటం కాని రోడ్డు నిర్మాణం పై అధికారులు దృష్టి పెట్టక పోవటం వలన రోడ్డు పూర్తిగా గోతులపడి వర్షం వస్తే గోతులలో నీరు చేరి చిన్నపాటి చెరువుల వలే కనిపిస్తున్నాయి. గణపవరం నుండి విప్పర్రు వెళ్ళె రహదారి వెంకయ్య వయ్యేరు గట్టుకు ఆనుకోని ఉండటంవలన రోడ్డు గోతులు వలన తాడేపల్లిగూడెం గూడేం నుండి విప్పర్రు మీదుగా గణపవరం రావడానికి ఆర్టిసి బస్సు ఉదయం 7 గంటలకు సాయంత్రం నాలుగు గంటలకు ప్రయాణీకులు తమ రాకపోకలు సాగిస్తారు.

# “నడకదారి ముంచిన నరకయాతన..!” బస్సు అందితే అదృష్టం.. లేదంటే నరకం గ్యారంటీ..!

## ప్రజల గమ్యం ఓ కన్నీటి కథ - పాలకుల నిశ్చలత్వం ఓ ప్రజాస్వామ్య విపరీతం!

ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్, ములుగు జిల్లా . మే 26

వృద్ధులు బస్సు కోసం ఎదురుచూస్తుంటే... కాలం వేచి ఉండదు!

విద్యార్థులు కళాశాల కోసం పరుగెడ్తుంటే... బస్సు నిలిచిపోతుంది!

మహిళలు ఇంటికే బస్సులో వస్తే... ప్రయాణం కన్నీటిగా మారుతుంది!

ఇదీ ములుగు జిల్లా ప్రజల నిత్య నరకయాతన..

హనుమకొండ నుండి మంగపేట దాకా నడిచే ఎలక్ట్రిక్ బస్సుల వాస్తవ చిత్రమే ఇది. పేరు పెట్టింది ప్రగతికి - కానీ పేదల బతుకులకే బాదుడయ్యింది.

ఒక్కో ప్రయాణం - ఓ శ్రమయాత్ర,

ఒక్కో బస్సు - ఓ శోకగాథ..!

వద్దన్నా వస్తోంది ఆలస్యం..

కావద్దన్నా వస్తోంది నిల్చునే శిక్ష..

ఎక్కడ చూసినా - ఛార్జింగ్ సమస్యలతో మెల్లగా నడిచే బస్సులు,

ఆ బస్సుల్లో నిల్చునే వృద్ధులు, విద్యార్థులు, మహిళలు...

ప్రయాణం ఎప్పుడో మొదలైపోయింది - గమ్యం ఎప్పుడొస్తుందో తెలియని దిక్కుతెలియని దుస్థితి. కనీస సీట్లు లేవు, కనీస కనికరం లేదు! “ఎలక్ట్రిక్ బస్సులు” అంటూ ప్రకటనలు వచ్చాయి కానీ... వాస్తవంలో మాత్రం ప్రజల గుండె నొప్పి వినిపించడంలేదు.

ఒక్కసారి నిల్చునే బస్సులో ప్రయాణించాల్సి వచ్చినా... జీవితాంతం మర్చిపోలేరు..!

సీతక్క - ‘రెబల్’ అన్న పేరుకి పదును పెట్టాలంటే ప్రజల గుండె చప్పుడు వినాలి.

కానీ ప్రజలు ఎదురుచూస్తున్నది ఉద్యమం కాదు - స్పందన..!

వారు ఎన్నిసార్లు మీడియా చెబితే చెప్తున్నారు, ప్రజాపోరాటాలు చేస్తే చేస్తున్నారు %-% కానీ బస్సు మాత్రం ముందుకు కదలడం లేదు. కదిలేది మాత్రం ప్రజల గుండెలో బాధ, తలనొప్పి, నిరాశ!

ప్రతి బస్సు యాత్ర - ఓ పరీక్ష!

ప్రతి ప్రయాణికుడు - ఓ ఓర్పు పర్యాయపదం!

ప్రభుత్వం మేల్కొనాల్సిన సమయం ఇది..!

ఇది బస్సు సమస్య కాదు

ఇది ప్రజల నిత్యజీవితాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలన వైఫల్యం..!

ప్రయాణికుల గుండె చప్పుడు వినే ప్రభుత్వం వస్తుందా..?

లేక.. ఈ నడకయాతనే ప్రజల జీవనవిధిగా మిగిలిపోతుందా..?




# కూటమి నేతల మాటలను ఖాతరు చేయని డి ఈ అర్హత ఉన్నాప్రక్కన పెట్టారంటున్నటిడిపి నాయకుడు....

ఉమ్మడి అన్నమయ్య జిల్లా రాజంపేటమే, 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:-తన కుమారుడు పసుపులేటి గంగాధర సాయి గత 15 నెలలుగా ఓబులవారిపల్లి మండలం గబ్బూరి వారి పల్లె విద్యుత్ ఉపకేంద్రంలో షిఫ్టు ఆపరేటర్ గా 15 నెలలు పని చేసినప్పటికీ ఒక్క రూపాయి జీతం ఇవ్వకుండా లంచం ఇవ్వాలని వేధిస్తూ అన్యాయంగా విధుల నుంచి తొలగించి అర్హత ఉన్నా ప్రక్కన పెట్టారని రాజంపేట మండలం శేషమాంబ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు ఈ విషయం పై కూటమి పార్టీల నేతలైన అన్నమయ్య జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమార్తి జగన్మోహన్ రాజు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ జనసేన రాజంపేట సమన్వయకర్త అతికరి కృష్ణ రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్ అన్నమయ్య డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ముక్కరూపానంద రెడ్డి ఆయన సతీమణి వరలక్ష్మి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి సైన్స్ సిటీ కేశినేని వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లి రాజంపేట విద్యుత్ శాఖ డి రాజశేఖర్ రెడ్డి కి ఫోను ద్వారా చెప్పినప్పటికీ వారి మాటలను కూడా ఖాతరు చేయలేదని ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో పో అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రెండు రోజుల క్రితం అరవసారి ముక్క రూపానందరెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేస్తూ ఈ విషయంలో తన జోక్యం ఏమీ లేదని తాను డి ఈ రాజశేఖర్ రెడ్డి కి ఈ సమస్యను పరిష్కరించాలని ఎప్పుడో చెప్పానని ఇంకా మీ సమస్య పరిష్కారం కాలేదా ఎందుకని డి ఈ అలా చేస్తున్నాడని ఆయన అంటున్నారని తెలిపారు వరలక్ష్మి వరం ఇచ్చిన




రూపానంద రెడ్డి అభయమిచ్చిన కూటమి పార్టీలకు చెందిన నాయకులు సమస్యను పరిష్కరించాలని పలుమార్లు చెప్పినా వారి మాటలను డి ఈ ఖాతరు చేయలేకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ లు చర్యలు తీసుకొని తనకు జరిగిన అన్యాయానికి మహానాడులో పరిష్కారం చూపాలని కోరుతున్నారు


# ప్రధాని మోదీ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 26

గుజరాత్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ. ఆయనపై పూలు చల్లి ఘనస్వాగతం పలికిన కర్నల్ సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వెల్లడించడంతో వార్తల్లో నిలిచిన సోఫియా పేరు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్థనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హర్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!


టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి ‘ఎస్ఎంఎస్’ సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి ‘ఎస్ఎంఎస్’ సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో



ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన ‘జాట్’ సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ ‘కేసరి చాప్టర్ 2’ సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ ‘తెరి’ ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ. 39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ. 160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.



నివాస్ సినిమా న్యూస్

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ ‘సీతారామం’. ‘యుద్ధం తో రాసిన ప్రేమకథ’ అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో ‘సిరుతై’ శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధంచిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.